

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 07, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


# నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డ

- బిజెపి, బీఆర్ఎస్ వి దిగజారుడు రాజకీయాలు
- గన్‌మెన్లను కేటాయించాలని తాపత్రయం
- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి



నలగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్చుకోలేక బిజెపి-బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి విమర్శించారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమనివారు హెచ్చరించారు. నల్లగొండ పట్టణంలోని1నెంబర్ వినాయక విగ్రహం వద్ద గణేష్ నిమజ్జనం రోజు బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు, మాజీ ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు పట్ల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వాళ్లను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్సవ కమిటీ ఆహ్వానంతో నిమజ్జనం రోజు ఒకటో నెంబర్ విగ్రహం ఆహ్వాన కమిటీ పిలుపు మేరకే మంత్రి రావడం జరిగిందని అన్నారు. మంత్రి మాట్లాడుతుండగా తనను స్టేజి పైకి పిలవలేదని అక్కసుతో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఘర్షణ వాతావరణం సృష్టించాడని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.150 కోట్లతో లతీఫ్ షాప్ గుట్ట, బ్రహ్మంగారి ఘాట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టిందని చెప్పాడు తప్ప కాంగ్రెస్ చేస్తుందని చెప్పి రాజకీయాలు చేయలేదన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడికి కనీస రాజకీయ అవగాహన లేదని ధ్వజమెత్తారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు జరుగుతుంటే బిజెపి జిల్లా అధ్యక్షుడు ఇది జీర్ణించుకోలేక పోయాడని అన్నారు. ఘర్షణ వాతావరణం సృష్టించడానికి ప్రయత్నించగా పోలీసులు అతన్ని అక్కడి నుంచి తరలించారని అన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కూడా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించాడని విమర్శించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ ఎమ్మెల్యే గన్మెన్ల కోసం పాకులాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులతో దాడులు చేయించుకుని గన్‌మెన్ లు పెట్టుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. గన్‌మెన్ల కోసం ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్న వీరిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. మేము దేవుని దగ్గర ఎన్నడూ రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత 25 సంవత్సరాలుగా అభివృద్దే ధ్యేయంగా,పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నాడని అన్నారు. వ్యక్తిగతంగా, పరోక్షంగా10 వేల మందికి సహాయం అందించాడని అన్నారు.నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నోటి దురుసు వలన గత ఎన్నికల్లో ప్రజలు 54 వేల ఓట్లతో కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటమి,

మిగతా 3లో

## గ్రామ పాలన అధికారులు పని పై పూర్తి శ్రద్ధతో విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్‌కు హాజరై మాట్లాడుతూ గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతున్నదని, ఎలాంటి సిఫారసులకు, పక్షపాతానికి ఇందులో తావు లేదని అన్నారు. గ్రామ పలనాధికారులుగా ఉత్తర్వులు అందుకున్న వారు సోమవారం నాటికి నూటికి నూరు శాతం విధుల్లో చేరాలని కోరారు. అభ్యర్థులందరి సమక్షంలోనే ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఐచ్ఛికాల మేరకు పోస్టింగులు కేటాయించడం జరుగుతున్నదని, అందువల్ల గ్రామ పాలన అధికారులు వారి ఐచ్ఛికం మేరకు తీసుకున్న పోస్టులలో చేరి శ్రద్ధ వహించి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వానికి రెవిన్యూ శాఖపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత గ్రామ పాలన అధికారులపై ఉందని అన్నారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో మంచి స్థానంలోకి రావాలి

### రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ జస్టిస్ షమీం మక్తర్

నల్గొండ జిల్లా బ్యూరో




చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో మంచి స్థానంలోకి రావాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్ అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్‌లో ఉన్న చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను వారి గజాల అంజుమ్ అక్తర్‌తో కలిసి సందర్శించారు. చైల్డ్ కేర్ సెంటర్‌లోని చిన్నారులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ జీవితం ఘర్షణలతో కూడుకొని ఉన్నదని, ప్రతి ఒక్కరు కష్టపడి చదివితేనే ముందుకు వెళ్తారని, ముఖ్యంగా పిల్లలు తప్పనిసరిగా చదువుకోవాలని అన్నారు. చదువుకునెందుకు ప్రభుత్వం అనేక అవకాశాలు, సౌకర్యాలను కల్పిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, భారత రాజ్యాంగం చదువుకునే హక్కును కల్పించిందని అన్నారు. గొప్పవారు కావాలనే పట్టుదల, సంకల్పంతో చదువుకోవాలని, ఎవరి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుందని, అప్పుడే సమాజంలో గౌరవంగా బ్రతకగలుగుతామని తెలిపారు. దాతల సహకారంతో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌ను నడిపిస్తున్న నిర్వాహక అధ్యక్షులు నాగసే నారెడ్డిని ఆయన అభినందించారు. ఈ కేంద్రం ద్వారా 500 మందిని చదివించి అభివృద్ధి చేయడం, 43 మంది అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చైల్డ్ కేర్ సెంటర్‌లోని పని చేస్తున్న వారిని ఆయన సన్మానించారు. చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగసేనారెడ్డి మాట్లాడుతూ 2005 సంవత్సరంలో ప్రారంభించిన చారుమతి చైల్డ్ కేర్ సెంట్రల్ ద్వారా ఇప్పటివరకు 500 మందికి చదువులు నేర్పించి వారిని పెద్దవారిని చేయడం జరిగిందని, అందులో చాలా మంది ఉద్యోగాలు చేస్తుండగా, మరి కొంతమంది వివిధ ప్రొఫెషన్లలో స్థిరపడ్డారని తెలిపారు. దాతలు, స్నేహితులు, ఇతరుల సహాయంతో ఈ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. సిడబ్ల్యుసి చైర్మన్ కృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు మాట్లాడారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, ఎల్ఐసి పాలసీదారుల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కట్ట వెంకటరెడ్డి, సిడబ్ల్యుసిసభ్యులు వెంకన్న,డిపిసి సభ్యులు గణేష్ ,సిడిపిఓ నిర్మల, మేనేజర్ శ్రీలత, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డ

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రెండు మూడు పార్టీలు మారిన వ్యక్తి కూడా యూరియాపై చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని, స్థాయిని మించి మంత్రిపై విమర్శనాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ నియోజక వర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్నాడని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా అని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యేను ప్రజలు గత ఎన్నికలలోనే చీకొట్టారని, అతనిని ప్రజలు ఎప్పుడో మరిచిపోయారని అన్నారు. చిల్లర రాజకీయాల కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మేము సహనం కోల్పోతే గణేష్ నిమజ్జనం రోజే వారిద్దరికీ గన్ మెన్లు వచ్చేవారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన సాగుతుందని పేర్కొన్నారు. అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం బిజెపి, బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తుంటారని విమర్శించారు. ఎక్కడ లేని విధంగా నల్లగొండలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు ఉందని ధ్వజమెత్తారు. గణేష్ నిమజ్జనం రోజు నల్లగొండలో జరిగిన సంఘటనే నిదర్శనం అని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి,రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కమిటీ సభ్యుడు కుసుకుంట్ల రాజిరెడ్డి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా అశోక్ సుందర్, నాయకులు బొజ్జ శంకర్, సురిగి వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్,పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు,కంచర్ల ఆనంద్ రెడ్డి,ఇటికాల శ్రీనివాస్,పిల్లి యాదగిరి యాదవ్,పెండెం పాండు,ఎగ్గడి సుజాత,బొబ్బలి స్వరూప రెడ్డి,పిల్లి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాటరీ ట్రై సైకిల్ ప్రతాపరెడ్డికి అందజేసిన బత్తుల ఊశయ్య



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని బ్రాహ్మణవెల్లముల గ్రామానికి చెందిన వికలాంగుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవిరెడ్డి ప్రతాప్‌రెడ్డికి రూ. 40వేల విలువ చేసే విద్యుత్ బ్యాటరీ సైకిల్‌ను నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్తుల భూషయ్య గౌడ్ తన సొంత డబ్బులు వెచ్చించి ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి కర్ణాకర్ రెడ్డి, నల్లమోతు సత్తయ్య, చిరుమర్తి ధర్మయ్య, గుత్తా నర్సిరెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, సోమనబోయిన మల్లయ్య, మూలుగు శేఖర్‌రెడ్డి, కల్లూరి నరసింహ, బొడిగె స్వామి, కొంపెని సైదులు, చిరుమర్తి అశోక్ పాల్గొన్నారు.

# గణనాధుడు శోభాయాత్రలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బాలకృష్ణ

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ శోభాయాత్రలో మాజీ సర్పంచ్ మాల్గ బాలకృష్ణ పాల్గొనడం జరిగింది. గణనాధుని విగ్రహాన్ని అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్ళి శోభాయాత్రలో ఆయన భక్తి ఉత్సాహాలతో పాల్గొనడం గ్రామ ప్రజలలో ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రతి



ఇంట్లో సంతోషం ఐశ్వర్యాలు సౌభాగ్యం ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి విజయాన్ని ప్రసాదించి అన్ని అడ్డంకులు తొలగించి శుభాకార్యాలకు మార్గం సుగుమం చేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిమజ్జన కార్యక్రమానికి చెరువును పరిశీలించిన శ్రీనివాసరెడ్డి



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని పెద్దచెరువు చౌటు బాయ్ వైపు వెళ్ళేదారిలో శ్రీవారిజాల వేణుగోపాల స్వామి కాశీగూడెం వైపు శ్రీగణేష్ నవరాత్రులు నిమజ్జనానికి కావల్సిన ఘాటు రోడ్డు, లైటింగ్, క్రైన్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని నల్లగొండ జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని మండల గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు వినియోగించుకోవాలని కోరారు. జాగ్రత్తగా నిబంధనలకు అనుగుణంగా నిమజ్జనం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ నార్కెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

# నరసింహాచార్యులను సన్మానించిన గ్రామస్తులు



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః నార్కెట్‌పల్లి మండలం తిరుమలగిరి గ్రామ గణేష్ ఉత్సవ కమిటి, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బ్రహ్మశ్రీ ఉత్తరపెల్లి నరసింహా చార్యులు మణికంఠచార్యులు కు తిరుమలగిరి, మాంద్ర గ్రామస్తులు కలిసి ఘనంగా సన్మానించారు. ఆంజనేయ స్వామి ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపెల్లి నరసింహాచార్యులు మణికంఠచార్యులు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు, ఉత్సవ కమిటి, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సన్మానించినందుకు రుణపడి ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాంద్ర మాజీ సర్పంచ్ సౌమ్య రమేష్, తిరుమలగిరి మాజీ సర్పంచ్ బోడ ఎల్లమ్మశ్రీనివాస్, గురుజ రాజేశ్వరి రాములు, యాట రాణమ్మ వెంకన్న, కట్టంగూరు కేశవయ్య, రాములు, పెగ్యపురం రాజు శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన

## – త్రినిటి పాఠశాల డైరెక్టర్ డాకర్ట్ ఉజ్జిని మంజుల

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే చివరి పాలన దినోత్సవం నిర్వహించినట్లు త్రినిటి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని త్రినిటి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ఆమే పాల్గోని మాట్లాడారు.. ఒక్క రోజు పాలలో విద్యార్థులు నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాతులపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్యుకోని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలబడాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవిబీ కృష్ణారావు, అధ్యాపక బృందం పాల్గోన్నారు.

# ముసాయిదా జాబితా అభ్యంతరాలు ఉంటే తెలుపాలి



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నార్కెట్‌పల్లి మండలంలోని ఎంపిటిసి, జడ్‌పిటిసి ఓటర్ల ముసాయిదా జాబితా పోలింగ్ కేంద్రాల వారీగా ఈనెల 6 నుండి 8వరకు మండల పరిషత్ కార్యాలయములో ప్రదర్శించడం జరుగుతుందని ఎంపిడిఓ ఉమేష్ చారి తెలిపారు. ఓటర్ల ముసాయిదా జాబితాపై పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 8వరకు స్వీకరించనున్నామన్నారు. అభ్యంతరాలు గ్రామ పంచాయితీ కార్యదర్శి లేదా మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వరకు అభ్యంతరాలు తెలుపాలని కోరారు.

# ప్రతి ఏడాది జాబ్‌క్యాలెండర్ విడుదల చేయాలి




హుజూర్‌నగర్‌టౌన్,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా జాబ్‌క్యాలెండర్ విడుదల చేయాలని,ప్రైవే ట్ పరిశ్రమల్లో తప్పనిసరిగా రిజర్వేషన్లు అమలు చేయాలని డివైఎఫ్ఐ మాజీ డివిజన్ అధ్యక్షులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివార ం డివైఎఫ్ఐ పట్టణ కమిటీ రామాల అనిత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక రైతుల భూములు,వనరులు వినియోగించి ఏర్పడిన ప రిశ్రమలు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపయోగపడాలని, బయట వారికి అవకాశం కల్పించడంవలన వారికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రేపాకుల మురళి, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్, పట్టణ కమిటీ సభ్యులు గొబ్బి అబ్రహం, నకినబోయిన శంకర్ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా అభ్యంతరాల స్వీకరణ పై మండల స్థాయి సమావేశం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 8వ తేదీన మండల పరిషత్ కార్యాలయం నందు ఓటర్ల జాబితా అభ్యంతరాల స్వీకరణపై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో లావణ్య శనివారం ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 7 ఎంపిటిసిలు, 1జడ్పీటీసీ స్థానానికి మొత్తం 37 ముసాయిదా పోలింగ్‌స్టేషన్ల జాబితా, ఎంపిటిసి,జడ్‌పిటిసి ఓటర్ల జాబితా అభ్యంతరాలపై సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులతో చర్చించనున్నట్లు ఆమె తెలిపారు.

# ముసాయిదా ఓటర్ల పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

అడవిదేవులపల్లి,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో ఎంపిటిసి,జడ్‌పిటిసి పోలింగ్ కే ంద్రాల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో మాతంగి రమేష్ కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 5 ఎంపిటిసిలు,1 జడ్‌పిటిసి స్థానంతో కలిపి 14,674 మంది ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు 6 ఉన్నాయన్నారు. ఈ నెల 8వ తేదీలోపు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సమర్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మునుగోడును కరువు మండలంగా ప్రకటించాలి

## సర్పంచ్‌ల ఫోరం తాజా మాజీ మండల అధ్యక్షుడు మిరియాల వెంకన్న



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడును కరువు మండలంగా ప్రకటించాలనీ సర్పంచ్‌ల ఫోరం తాజా మాజీ మండల అధ్యక్షుడు మిరియాల వెంకన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికీ సరైన వర్షాలు పడలేదన్నారు. గత సంవత్సరం కరువు ఏర్పడి నూటికి 70 శాతం బోర్లు ఎండిపోయాయనీ అవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం కూడా 50 సంవత్సరాలు కన్నా తక్కువగా వరి పంటలు వేసి కావలసిన పెట్టుబడి పెట్టారన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో ఏర్పడిన యూరియా కొరతతో పంటలకు సరియన సమయంలో రైతులు మందులు పెట్టలేకపోతున్నారని మండిపడ్డారు. మునుగోడులో వర్షాలు సరిగా లేనందున వరి పంట పెట్టిన 50 శాతంలో 25% పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉన్నదన్నారు. ఈ సెప్టెంబర్ మాసంలో వర్షాలు అనుకున్నంత పడకపోతే 100% బోర్లు ఎండిపోయి ప్రమాద ఘంటికలు మునుగోడు ఉండే ప్రమాదం ఉన్నదని జోస్యం చెప్పారు. ఇప్పటికీ ఎక్కడ చూసినా చెరువులు గాని, గుంటలు గాని చిన్న చిన్న గుంతలు గాని నీరు లేక వేల వేల బోతున్నాయన్నారు. చెరువులు, కుంటలు నిండని మునుగోడును ప్రభుత్వం తక్షణమే సర్వే చేయించి వరి పండించే రైతులకు నష్టపరిహారం చెల్లించాలి డిమాండ్ చేశారు. అడపాదడపా కురుస్తున్న వర్షాలకు తాత్కాలికంగా పత్తి పంటలు పచ్చగా కనిపిస్తున్నాయన్నారు. పూర్తిగా వర్షాలు పోయి ఎండలు కొడితే పశువులకు, పక్షులకు, మనుషలకు నీటి ఎద్దడి ఏర్పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నదన్నారు. ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపట్టి వరి రైతులను మరియు మనుషులు, పశువుల, పక్షుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా కొండ్రెడ్డి సత్తిరెడ్డి పొట్లపల్లి రవీందర్

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయునీగా పనిచేస్తున్న కొండ్రెడ్డి సత్తిరెడ్డి మరియు ఊకోండి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పొట్లపల్లి రవీందర్ లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం 2025 అవార్డుల కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు భవనాలు ,సినిమాటోఫోగ్రఫీ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం, షీల్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ విద్యా రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి జిల్లా అధికారులు గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడంతో మరింత బాధ్యతలు పెరిగాయన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంలో, బోధనలో వినూత్న పద్ధతులను అనుసరించడంలో ప్రత్యేక గుర్తింపు రావడం ఆనందంగా ఉన్నదన్నారు. తాము పొందిన గుర్తింపు తమకే కాకుండా పాఠశాలకు, గ్రామానికీ గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



### మండల జిల్లా పరిషత్ ఎన్నికల ఓటర్ల జాబితా

# పోలింగ్ స్టేషన్‌లపై అభ్యంతరాల స్వీకరణ

**- మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి**

**- ఎంపీటీసీ జడ్పీటీసీ**

**ముసాయిదా పోలింగ్ స్టేషన్ జాబితా విడుదల**

**- ఈ నెల 8 వరకు అభ్యంతరాల స్వీకరణ**



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే 2వ సాధారణ మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలకు సంబంధించి ఎంపిటిసిల వారిగా ముసాయిదా ఓటర్ జాబితాల ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల చేసినట్లు మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీల వారిగా ఓటరు జాబితా తయారీ ప్రచురణ, పోలీస్ స్టేషన్ల జాబితా ప్రచురణను ఎన్నికల సంఘం గత నెల 30న నోటిఫికేషన్ విడుదల చేసింది అన్నారు. ఇట్టి ముసాయిదా ఓటరు జాబితా పోలీస్ స్టేషన్ల జాబితాల అభ్యంతరాలను ఈనెల 6 నుంచి 8 వరకు స్వీకరించబడతాయన్నారు. అదే రోజు ఉదయం 11.30 గంటలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని గుర్తింపు పొందిన సమస్త రాజకీయ పార్టీల అధ్యక్షులు కార్యదర్శులకు సకాలంలో హాజరై అభ్యంతరాలను తెలుపాలని కోరారు. ఈ నెల 10 న ఎంపీటీసీ ల వారిగా తుది ఓటర్ జాబితా,పోలింగ్ స్టేషన్ ల వివరాలు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రచురింబడుతున్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : పేద, మధ్య తరగతి కుటుంబా లను దృష్టి లో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ స్లాబ్‌లను సవరించి నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాల పైన భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించినందున చిట్యాల పట్టణ కేంద్రంలో శనివారం బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగస్వామి,బీజేపీ సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్, కన్నీబోయన మహాలింగం యాదవ్, పల్లె వెంకన్న ,బోడిగే అశోక్, గంజి గోవర్ధన్, జయరాపు రామకృష్ణ, కందటి చంద్రారెడ్డి ,దామరోజు నాగరాజు, నల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంచార విముక్త జాతుల దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి లక్ష్మీనారాయణ

బీబీనగర్,మేజర్,న్యూస్ః ఈ నెల 10న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే సంచార విముక్త జాతుల దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని విముక్త జాతుల జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సంచార జాతుల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మహిళా



అధ్యక్షురాలు కోట అనితతో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీంద్ర భారతీలో ఈ నెల 10 సంచార జాతుల విముక్త దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు అట్టడుగు వర్గానికి చెందిన సంచార జాతులు,వెనుకబడిన బీసీలు అందరూ సమైక్యంగా భారీగా తరలి వచ్చి సంచార జాతుల విముక్త దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మర్రి వెంకటేష్,మర్రి ఆనంద్,మర్రి శంకర్,శ్రీనివాస్, శ్రీకాంత్,కమిటీ సభ్యులు సతీష్,శ్రీధర్,భారతమ్మ,అరుణ,పద్మ, రమాదేవి,సంధ్య, శివ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు నిర్ణయం హర్షనీయం

## మల్లెపాక సాయిబాబా



తుంగతుర్తి మేజర్ న్యూస్ ః ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్నటువంటి జివిస్టీ తగ్గింపు నిర్ణయంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నిత్యావసర వస్తువుల ధరలు పేద ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఇది పేదలకు ఎంతో మేలు చేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. జీఎస్టీ గురించి తప్పుడు ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తగ్గింపుతో రాష్ట్రాల ఆదాయం కోల్పోతుందని విమర్శిస్తున్నారు కానీ పేదవారికి ధరలు అందుబాటులో ఉంటాయని ఆలోచించలేకపోతున్నారన్నారు. జిఎస్టీ తగ్గింపు ద్వారా మోడీ ప్రజలకు దసరా దీపావళి కానుక అందించారన్నారు.

# అన్నెపర్తి జ్ఞానసుందర్ కృషి

## అద్వాన స్థితిలో ఉన్న రోడ్డు స్థానంలో సిసి రోడ్డు

తుంగతుర్తి మేజర్ న్యూస్ ః బార్ అసోషియేషన్ తుంగతుర్తి అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ కృషి ఫలితంగా మెయిన్ రోడ్డుపై కోర్టు ముందు గుంతలమయంగా అద్వాన స్థితిలో ఉన్న రోడ్డు స్థానంలో సిసి రోడ్డు మంజూరు కావడం జరిగింది. ఎప్పుడో పూర్తి కావాల్సిన మెయిన్ రోడ్డు వెడల్పు కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో పూర్తి కాకపోవడం వలన వర్షాకాల సమయంలో మెయిన్ రోడ్డు గుంతలమయమై వాహనదారులకు అద్వానస్థితిగా ఏర్పడింది. ఇది గమనించిన జ్ఞానసుందర్ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవెళ్లగా అతని ఆదేశానుసారం ఆర్ అండ్ బి సిఈ నుండి వెలువడిన మోస్ట్ అర్జంట్ కంప్లీట్ ప్యాచ్ వర్క్ అండ్ రిపోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆర్ అండ్ బి అధికారులు శనివారం తుంగతుర్తికి వచ్చి రోడ్డుని పరిశీలించారు. గుంతలమయమై అద్వాన స్థితిలో ఉన్న 300 మీటర్ల రోడ్డు స్థానంలో సిసి రోడ్డును మూడు రోజులలో వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారామయ్య, డిఈ పద్మావతి, ఏఈ యుగంధర్, కాంట్రాక్టర్ రామ్మోహన్‌రావు, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ రవికుమార్, వంశీ, నాగరాజు, ఎన్‌ఎస్‌యుఐ కొండరాజు, పెద్దబోయిన అజయ్, సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# వినాయకుని లడ్డు కైవసం చేసుకున్న పలువురు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మండల పరిధి పంతంగి గ్రామ చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడు నవరాత్రులు పూజలు అందుకొని శుక్రవారం నిమజ్జన శోభయాత్రలో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట కార్యక్రమం నిర్వహించారు. ఈ వేలం పాటలో భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా ఉపాధ్యాక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి పాల్గోని 80,116 రూ॥లు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో చత్రపతి యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గోన్నారు.



**చౌటుప్పల్ :** మండల పరిధి ఆరెగూడెం గ్రామంలొ చత్రపతి శివాజి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం నిమజ్జన శోభయాత్రలో భాగంగా లడ్డు వేలం పాట కార్యక్రమం నిర్వహించారు. ఈ వేలంలో మునగాల మహిపాల్ రెడ్డి పాల్గోని వరుసగా ఐదోసారి గణనాథుడు లడ్డును రూ॥ 2,80,016 లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ సభ్యులు పాల్గోన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం పట్టణ మండల కమిటీ



ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని మండపం వద్ద శుక్రవారం గణేష్ నిమజ్జన శోభాయాత్రలో భాగంగా లడ్డు వేలం నిర్వహించగా వేలంలో పోటిపడి ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త– శ్రీదేవి దంపతులు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం కమిటీ నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మంచి కంటి భాస్కర్ గుప్త, సోమవారం సత్తయ్య, తడకమళ్ళ శ్రీను, నాంపల్లి శ్రీను, దాచేపల్లి శ్రీను, లీల రమేష్, శోభన్ బాబు, గోరేటి నరసింహరాజు, చెరుకు అశోక్, మర్యాల కనకయ్య, తాడిచె ట్టు వెంకన్న పాల్గోన్నారు.

చౌటుప్పల్ మండల పరిధి కోయ్యలగూడెం గ్రామ పద్మజ్యోతి యువజన



సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో స్వామివారి లడ్డు వేలం కార్యక్రమం కమిటీ అధ్యక్షులు నామని నరేష్ నిర్వహించారు. వేలంలో 1,26,116 రూ॥లు గుర్రం రమాశంకర్ లడ్డు వేలంలో పాల్గోని కైవసం చేసుకున్నారు. స్వామివారి శాలువ 15,116 రూ॥లు బీనపెల్లి కులశేఖర్ కైవసం చేసుకున్నారు. వేలం లో పాల్గోని కైసవం చేసుకున్న వారికి కమిటీ అధ్యక్షులు నామని నరేష్ శాలువతో సత్కరించి లడ్డు, శాలువాను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అప్పం ప్రేమ్ కుమార్, కోశాధికారి గంజి శేఖర్, సహాయ కార్యదర్శి పాలాది పాండురంగం, సుభ్యులు జే రాఘవేంద్ర, జి శ్రీనివాస్, వి సతీష్, కే శ్రీనివాస్, బి గిరీష్, కే పాండు, వి సురేందర్, పి శివ, పి శ్రీనివాస్, ఎస్ కుమారస్వామి, ఆర్ వెంకటేష్, ,వి రాజు తదితరులు పాల్గోన్నారు.

**కోదాడ :** పట్టణంలో కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్స



వాలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు నిమజ్జనం సందర్భంగా శనివారం గణేష్ లడ్డూ వేలంపాటను వేలంపాట వేయగా గణేష్ లడ్డూను వేలంపాటలో శ్రీ లక్ష్మీ సాయి లారీ సప్లై ఆఫీస్ వారు చింతల వీరయ్య బృందం సభ్యులు 3,51, 557.00 రూపాయలకు పాటలో స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా చింతల వీరయ్య కు అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం రెండో రోజు ప్రశాంతంగా ముగిసింది. కోదాడ పట్టణంలో దాదాపు అన్ని విగ్రహాల నిమజ్జన కార్యక్రమం పూర్తయింది. పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు మండపాల వద్ద జరిగిన కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్



అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని గణనాథుని వద్ద శనివారం లడ్డూ వేలం పాటను నిర్వహించారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ వేలం పాటలో లడ్డూను రూ .1,45, 500 రూపాయలకు కైవసం చేసుకున్నాడు. అదేవిధంగా స్వామివారి కలశాన్ని కూడా దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ ఆదిదేవుడైన వినాయకుడి ఆశీర్వాదం గ్రామస్తులందరి మీద ఉండాలని ఎలాంటి విఙ్ఞానమైన తొలగించాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్టు అన్నారు. తొమ్మిది రోజులపాటు ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. పండుగలు, ఉత్సవాలు గ్రామస్తుల మధ్య ఐకమత్యాన్ని, ఉత్సాహాన్ని పెంచుతాయని అన్నారు. గణనాథుడి శోభాయాత్రను కూడా ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలకు తన సహకారం ఎప్పటికీ ఉంటుందని వెల్లడించారు.

**మునుగోడు :** గణపయ్య కృపతో ప్రతి ఇంటా సమృద్ధి, శాంతి, సౌభాగ్యం కలగాలనీ సామాజిక సేవకులు కంచర్ల సందీప్ ఆకాంక్షించారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని 2వ వార్డ్‌లో ఐకాన్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో గణపయ్య లడ్డూను వేలంలో వేశారు. ప్రతీ ఏటా జరిగే ఈ లడ్డూ వేలం పాటకు భక్తులు పోటీపడుతూ అధిక ధరకు కొనుగోలు చేస్తారు. ఈసారి జరిగిన లడ్డూ వేలంలో మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు కంచర్ల సందీప్ రూ. 8,516/– అత్యధిక ధరకు బిడ్ చేసి లడ్డూను తన సొంతం చేసుకున్నారు. వేలం పాటలో లడ్డూ దక్కించుకోవడం సంతోషంగా ఉందని సందీప్ ఆనందం వ్యక్తం చేశారు. గణపయ్య కృపతో ఈ అదృష్టం దక్కిందన్నారు. ఈ సందర్భంగా లడ్డూను దక్కించుకున్న నిర్వాహకులు సందీప్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు యేటా గణేష్, యేటా మధు, ఉదయ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న అక్కినపల్లి యాదగిరి రజక



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలం నల్గొండ జిల్లా విద్యారంగంలో మరో గర్వకారణమైన ఘట్టం చోటుచేసుకుంది. గుర్రంపోడ్ మండలం, కొనాయిగూడెం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అక్కినపల్లి యాదగిరి రజక జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం చేతుల మీదుగా యాదగిరి ఘనంగా అవార్డును స్వీకరించారు. ఉపాధ్యాయ వృత్తిని సేవగా భావించి, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో నిత్యం కృషి చేస్తున్న యాదగిరి ప్రతిభకు ఈ అవార్డు గౌరవ సూచికమనీ అధికారులు, సహచరులు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇస్తూ, సామాజిక కార్యక్రమాల్లోనూ చురుకుగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని యాదగిరి మాట్లాడుతూ "ఈ అవార్డు నా ఒక్కరి కృషి కాదు. పాఠశాల సిబ్బంది సహకారం, విద్యార్థుల కృషి, గ్రామ ప్రజల ప్రోత్సాహం వల్లే సాధ్యమైంది. భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి ఇది నాకు ప్రేరణగా నిలుస్తుంది" అని అన్నారు. యాదగిరి విజయంపై నల్గొండ పట్టణం ప్రియదర్శిని కాలనీ గూడపూర్ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, "మన ఊరికి, గర్వకారణం" అని కొనియాడారు. విద్యారంగంలో ఆయన కృషి ఇతర ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# యూరియా కొరతను నివారించాలి




చిట్యాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రైతులు వేసిన పంటలకు సరిపడా యూరియా అంధక డీలర్ షాపుల వద్ద ఎదురుచూసే దుస్థితి వచ్చిందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం విమర్శించారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి జూన్ నెల నాటికే 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాల్సి ఉన్న కేవలం నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకపోవడం వల్ల తీవ్రమైన యూరియా కొరతను తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్నారని అన్నారు . పెండింగ్ లో ఉన్న 5 లక్షల మెట్రిక్ టన్నులతో పాటు ఈ రెండు నెలల కాలంలో రైతాంగానికి అవసరమున్న యూరియాను కూడా కలిపి ఇవ్వాల్సినటువంటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్షత పూరితమైనటువంటి ధోరణితో బిజెపి పాలిత రాష్ట్రాలకు ఎక్కువగా అందిస్తూ తెలంగాణ రాష్ట్రంపై వివక్షత చూపిస్తూ కావలసినంత యూరియాను ఒకేసారి అందించకుండా విడతల వారీగా ఇవ్వడంతో ఎప్పుడు వస్తుందో యూరియా అని రైతాంగం యూరియా కోసం ఎదురుచూసే విధంగా బిజెపి సర్కారు చేస్తుందని విమర్శించారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటాను ఒకేసారి దిగుమతి చేయించి యూరియా కొరత లేకుండా రైతాంగ సమస్యలను పరిష్కరించి వ్యవసాయ పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అయితే రాజు నరసింహ నాయకులు అవిశెట్టి శంకరయ్య మాదిరబోయిన వెంకన్న చిరబోయిన గట్టయ్య బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో క్రాంతి యూత్ ఆధ్వర్యంలో

# మహా అన్నదాన కార్యక్రమం



నందికొండ, మేజర్‌న్యూస్ : క్రాంతి యువజన సేవా సంఘం 23వ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ తేదీ శనివారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా అన్నదానం చేసిన విజయపురి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీను నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. 23వ గణేష్ మహా అన్న ప్రసాద కార్యక్రమానికి సుమారు 2500 భక్తులు హాజరైనారు. క్రాంతి యువజన సేవా సంఘం సభ్యులు ప్రెసిడెంట్ శివ వైస్ ప్రెసిడెంట్ నిమ్స్ శివ, క్యాషియర్ వెంకట్, సత్యనారాయణ, సాయి, నిఖిల్, వార్డెన్ సాయి, శివ నాగులు, భరద్వాజ్ సైదులు, హేమంత్, పవన్, జీవన్, శీను మహిళా వినాయక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం జీవితం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి జిట్టా

### భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి జిట్టా బాలకృష్ణారెడ్డి అని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.శనివారం జిట్టా మొదటి వర్థంతి సందర్భంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మండలకేంద్రంలోని జిట్టా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం నిత్యం పరితిపించేవారని, తెలంగాణ కళారూపాలు, వంటకాలు, తెలంగాణకు జరిగిన అన్యాయంపై కళాకారుల ప్రదర్శనలతో తెలంగాణ ఉద్యమానికి నూతన రూపం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి జిట్టా అన్నారు.రాష్ట్ర సాధన కోసం,భువనగిరి ప్రజా శ్రేయస్సు కోసం సొంత నిధులను వెచ్చించి చివరికి ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని ఆవేధన వ్యక్తం చేశారు.భువనగిరి ఎమ్మెల్యేగా రెండు సార్లు స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసిన స్వల్ప తేడాతో ఓడినప్పటికి ఆయనకు రాజీయంగా అన్యాయం జరిగిందని అన్నారు.భువనగిరి ఖిల్లాకు లక్షల రూపాయలు వ్యయంతో లైట్లు వేసి ఖిల్లా వైభవాన్ని ప్రపంచానికి చాటిన ఘనత జిట్టాకే దక్కుతుందని తెలిపారు.అదేవిధంగా నల్లగొండ జిల్లా ప్రజలను ఫ్లోరైడ్ రక్కసి నుంచి కాపాడేందుకు 20 ఏళ్ల క్రితమే కోట్లు ఖర్చు చేసి వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేసి ప్రజల హృదయంలో నిలిచిన మహనీయుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అని అన్నారు. ప్రభుత్వాలు చేయలేని పనులు ఆయన చేసి చూపించారని అన్నారు.అదేవిధంగా ఎయిమ్స్ పూర్తి స్థాయిలో అందుబాటు కోసం,మూసి సాగునీటి కాల్వలు,ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశాడని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజల కోసం నిత్యం పరితపించి తన జీవితాన్ని అంకితం చేసిన జిట్టా ఆశయాలను కొనసాగించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిట్టా బాలకృష్ణా తండ్రి జిట్టా బాల్‌రెడ్డి,జిట్టా సతీమని సునీతారెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,గడ్డం బాల్‌రెడ్డి,వాకిటి గణేష్ రెడ్డి,గడ్డం బాలకృష్ణ గౌడ్,గోళి నరేందర్ రెడ్డి,పంజాల పెంటయ్య గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,నరగోని మహేష్ గౌడ్,అల్వా మోహన్ రెడ్డి,జిట్టా అభిమానులు చింతల లక్ష్మీనారాయణ,సోమారం శంకర్,సామల ప్రవీన్ రెడ్డి,చెరుకు భాస్కర్,గాండ్ల రవి,జంగయ్య, సంతోష్ రెడ్డి,కడెం సాయిలు,కిషోర్ రెడ్డి,నాయకులు గాదె నరేందర్ రెడ్డి,కిషన్‌రావు,రాచమల్ల శ్రీనివాస్‌లు,చింతల సుదర్శన్ రెడ్డి,మంచాల రవికుమార్, ఎండి అక్బర్,కడెం చంద్రశేఖర్,అమృతం శివకుమార్,పిట్టల అశోక్,నరహరి,సోమ్ రమేష్, చీర ఐలయ్య,జక్కి నగేష్,ఏలిమినేటి సుమన్ రెడ్డి,కొంతం భాస్కర్ గౌడ్, పేరబోయిన నరేష్,కాటం గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, పరంకుశం, శ్రీనివాస్,రామసాని నివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# పాశం కిరణ్ కుమార్ రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే

### ఖుదాబక్షపల్లిలో కంటి వెలుగు ప్రారంభం..!



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని మండలంలోని ఖుదాబక్షపల్లి గ్రామానికి చెందిన పాశం కిరణ్ కుమార్ రెడ్డి తన తండ్రి పాశం ధర్మారెడ్డి జ్ఞాపకార్థంగా గ్రామంలో శంకర నేత్రాలయ సౌజన్యంతో ఉచిత కంటిపొర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తన అభిమాన నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆహ్వానించారు. అనంతరం ఉచిత కంటిపొర వైద్య శిబిరాన్ని రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కంటిపుర సమస్య ఉన్నవారికి వెంటనే మొబైల్ ఆపరేషన్ థియేటర్లో అక్కడే ఆపరేషన్ చేసే విధంగా ఏర్పాటుచేసిన మొబైల్ ఆపరేషన్ థియేటర్‌ని కూడా ప్రారంభించారు. కంటి వైద్య శిబిరానికి సహకరించిన మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. వారం రోజులు జరిగే ఈ కంటి వైద్య శిబిరంలో మండల వ్యాప్తంగా ప్రజలు వైద్య పరీక్షలు, ఆపరేషన్లు నిర్వహించుకొని ఉచితంగా మందులు పొందాలని పాశం సురేందర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

# రాజకీయాల కంటే సేవా కార్యక్రమాలకే ప్రాధాన్యత

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రాజకీయాల కంటే సామాజిక సేవా కార్యక్రమాలకే ప్రాధాన్యతనిస్తారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు శనివారం ఆయన మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. విద్యార్థినుల డార్మెటరీ హాల్, డైనింగ్ హాల్, వంటగది, బాత్రూంలు, లెట్ రూమ్‌లు పరిశీలించి నాన్యమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినప్పటికీ విద్యార్థులకు పెట్టె భోజనంలో నాణ్యత ఉండడం లేదని అన్నారు. అనంతరం మోడల్ పాఠశాలను పరిశీలించారు. తరగతిగదులు ఆటస్థలం పరిశీలించి మోడల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీ ఉంటుందని, వారందరూ వచ్చి మోడల్ పాఠశాలలో ఏ సమస్యలు ఉన్నాయని విషయాలకు సంబంధించి పరిశీలన చేసి పరిష్కరిస్తారని తెలిపారు. అనంతరం మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు చేరుకొని 1 కోటి 25 లక్షల తన సొంత ఖర్చుతో నిర్మిస్తున్న తొమ్మిది నూతన తరగతి గదులను, 30కి పైగా బాత్రూంలు లెట్ రూమ్‌లను, మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు. కస్తూరిబా పాఠశాల ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభాలను తీగలను వెంటనే తొలగించాలని విద్యుత్ అధికారులను ఫోన్లో ఆదేశించారు. కస్తూరిబా పాఠశాల విద్యార్థినులకు ఆడుకోవడానికి నూతన ఆటస్థలం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను సర్వే చేయించి ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆట స్థలాన్ని ప్రభుత్వ భూమి ఎంతవరకు ఉంటే అంతవరకు విస్తరించాలని సూచించారు. గ్రామంలో ఉన్న ధనవంతులు బయటికి వచ్చి సేవా కార్యక్రమాలు చేస్తే గ్రామం మరింత అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్రావు, మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి మేటర్ యాదయ్య, మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, యూత్ మండల మహిళా యువ నాయకురాలు మెందు దీపికా రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కోడాల అల్వాల్ రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ,ఎంపీటీసీలు, కార్యకర్తలు హాజరయ్యారు.

# నేత పరిశ్రమలను సందర్శించిన విద్యార్థులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం నేరడ గ్రామంలోని నేత పరిశ్రమలను పట్టణానికి చెందిన ఆక్స్ఫర్డ్ విద్యార్థులు శనివారం సందర్శించారు. పవర్ లూమ్స్, హ్యాండ్లూమ్స్ పద్ధతుల్లో బట్టలు తయారయ్యే విధానాన్ని విద్యార్థులు ఈ సందర్భంగా తెలుసుకున్నారు. తరగతి గదుల్లో బట్టలు తయారు చేసే విధానాన్ని వినడం ద్వారా తెలుసుకున్న విద్యార్థులు దానిని ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా బట్టల తయారీపై వారు మరింత అవగాహనను ఏర్పరచుకున్నారు. పాఠశాల విద్యార్థులకు నేత కార్మికుడు మిరియాల ప్రభాకర్ బట్టల తయారీ విధానం గురించి వివరించారు. పత్తి వడకడం, నూలు తయారు చేయడం, కండెలు పట్టడం, బట్ట నేయడం గురించి ఆయన విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. పవర్ లూమ్‌తో పాటు, మగ్గం పై వస్త్రం తయారీ విధానాలనులను విద్యార్థులు తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని ఉదయ సముద్రం ప్రాజెక్టుని విద్యార్థులు సందర్శించారు. వ్యవసాయ ఆధారిత రిజర్వాయర్ కావడంతో దాని ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయ సిబ్బంది బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెద్ది పద్మ, నమ్ముల ఆనంద్ కుమార్, భిక్షం రెడ్డి, షమీమ్ ఉన్నీసా బేగం, పి సంతోష, ఎస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిట్టా బాలకృష్ణ రెడ్డి ప్రధమ వర్ధంతి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో శనివారం మల్లీ దశ తెలంగాణ ఉద్యమ నాయకుడు యువ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ జిట్ట బాలకృష్ణారెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా నాయకులు జిట్ట అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ జిట్టా బాలకృష్ణారెడ్డి మరణించిన ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి పోయిన వ్యక్తి జిట్టా బాలకృష్ణారెడ్డి అని అన్నారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ముందుండి ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు పోరాడిన వ్యక్తి బాలకృష్ణ రెడ్డి అని అంతేకాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ బాధితులను చూసి చలించి గ్రామాలలో తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీరు అందించిన గొప్ప వ్యక్తి మూసి ప్రక్షాళన కోసం ఎన్నో పోరాటాలు చేశాడు ఈరోజు ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు రాబోయే రోజుల్లో ఆయన ఆశయాలను సాధించాలని అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు అనంతరం మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో పనులు బిస్కెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ చిలుగురి సత్తిరెడ్డి బడుగు సత్యనారాయణ కంకల కిష్టయ్య సిర్పంగి స్వామి మైసొల్ల మత్స్యగిరి పబ్బు స్వామి బొల్లు శ్రీను పల్సం రాజు నానాచర్ల రమేష్ అబ్దుల్ సమ్మద్ పడమటి దామోదర్ రెడ్డి రాపోలు సుదర్శన్ బత్తిని సత్యనారాయణ కొండూరు సాయి బత్తిని రవీందర్ మస్కు నరసింహ కంకల శ్రీనివాస్ సంగిశెట్టి క్రిస్టఫర్ మారగోని శ్రీనివాస్ అంబటి మోహన్ కూర వెంకటేష్ లగ్గొని వెంకటేష్ నాయకులు జిట్ట అభిమానులు తదితరులు పాల్గొన్నారు.